జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

ఆదివారం | 11 | ఫిబ్రవరి | 2024    పేజీలు: 9


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన చెవిటి

తుంగతుర్తి ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సూర్యపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా సూర్యపేట జిల్లాలోని రాజకీయ పరిస్థితులను వివరించినట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అనంతరం ఇటీవలనే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,సీతక్కను కలువగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.





# వ్యవసాయ రంగంలో రైతులు లాభాలు రాణించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ పిబ్రవరి 10(ప్రజాజ్యోతి): వ్యవసాయ ఉత్పాదకతలో రైతుల నష్టాలను తగ్గించి, లాభాలు పొందేందుకు ఆయా ప్రత్యేక ఉత్పత్తికి సంబంధించి 100 రైతు ఉత్పాదక సంస్థలను తయారు చేస్తామని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన తెలిపారు. శనివారం ఆమె కట్టంగూరు మండలం, అయిటి పాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవి గూడెం శివారులో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ నిర్వహిస్తున్న నిమ్మకాయ, కూరగాయల మార్కెటింగ్ విధానం, నిమ్మకాయ ఒరుగుల తయారీ విధానం, కష్టం హైరింగ్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్, ఇన్పుట్ షాపులలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తయారు చేస్తున్న విధానం, భవిష్యత్తులో చేయబోయే నిమ్మకాయ పచ్చడి, నిమ్మకాయ జ్యూస్, నిమ్మకాయ పీల్స్ తయారీ గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొంతమంది రైతులు కలిసి రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతు ఉత్పాదకతలో నష్టాలు తగ్గించుకోవడమే కాకుండా, లాభాలు పొందవచ్చని తెలిపారు. వ్యవ సాయ ఉత్పత్తులకు సంబంధించి ఒక్కో స్పెషలైజేషన్ లో 100 రైతు ఉత్పాదక సంస్థలను తయారు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ..మిగతా 2లో

## రాష్ట్ర చరిత్రలో ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ఎన్నడూ లేదు

**ఆరుగ్యారెంటీలను అటకెక్కించేలా బడ్జెట్ ఉంది**

**నిరుద్యోగులు, యువకులు, రైతులు, మహిళలు, సబ్బండ వర్గాలను ప్రభుత్వం మోసం చేసింది**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరుగమన బడ్జెట్ అని 6 గ్యారంటీలను అటకికిక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంట జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు.ప్రభుత్వానికి ఐదు నుండి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసిఆర్ చెప్పడం జరిగిందన్న జగదీష్ రెడ్డి,రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు.ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ప్రవేశ పెట్టలేదని విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ గెలుపును బుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను,యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు.రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ..మిగతా 2లో

## హాలియా మున్సిపాలిటీ చైర్మన్ పై అవిశ్వాస నోటీసు

2



## ఇంటింటా గృహజ్యోతి పథకం సర్వేకు శ్రీకారం

వినియోగదారులు మీటర్ రీడింగ్‌కు సహకారం -పక్కాగా ఆధారాలతో సర్వేసులు అనుసంధానం
ఎక్కడ పొరపాట్లు జరగకుండా చర్యలు
ఉచితంగా 200 యూనిట్లు అమల్లోకి..



2

## ఘరానా దొంగల ముఠా అరెస్ట్

9





# వ్యవసాయ రంగంలో రైతులు లాభాలు రాణించాలి

**మొదటి పేజీ తరువాయి...**

తేనెటీగల పెంపకం, మష్రూమ్ వ్యవసాయం ,చేపల పెంపకంవంటివి ఎఫ్ ఎఫ్ పి ఓ లతో సమీకృతం చేస్తామని వెల్లడించారు. అన్ని శాఖల సమన్వయంతో కట్టంగూర్ లో నిర్వహిస్తున్న ఎఫ్ పి ఓ విధానం బాగుందని, కట్టంగూరు ఎఫ్ పి ఓ అభివృద్ధికి తన పరిధిలో మరిన్ని అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. కూరగాయలు, పండ్ల వ్యర్థాలతో ఎరువుల తయారీ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంగీత లక్ష్మీ, డి ఆర్ డి ఏ పి డి కాలిందిని, నాబార్డ్ డిఎం వినయ్ కుమార్, ఎల్డీఎం శ్రమిక్, నకిరేకల్ నియోజకవర్గం ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, గిరి ప్రసాద్, జానిమియా కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ అడ్వైజర్, నల్గొండ మాజీ శాసనసభ్యులు నంధ్యాల నర్సింహారెడ్డి, కట్టంగూరు ఏప్ పి వో చైర్మన్ చాగొని సైదమ్మ తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర చరిత్రలో ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ఎన్నడూ లేదు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రస్తావనే బడ్జెట్లో తీసుకురాలేదన్నారు.రైతు బందు15000 చేస్తామని,అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం వారి పై ప్రేమ తో పెట్టలేదు వారి పర్సులు కొట్టేయడం కోసమే అని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిజమయ్యాయని ఆరోపించారు.మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని అన్నారు.ఏ పథకమైన బడ్జెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న 12000 ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు.ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు.దళితులు,గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు.ఆలీబాబా 40 దొంగల్లా రేవంత్ బ్యాచ్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నరని అన్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం,కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకు అని ప్రశ్నించారు.విధ్యుత్ రంగ సంస్థల ద్వార పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు.గృహ జ్యోతి పథకానికి కేటాయించిన బడ్జెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు.ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు.తెలివి లేక అయినా లేదా మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు.ప్రభుత్వం పట్ల తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త గా ఉండాలన్న జగదీష్ రెడ్డి,గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలు పై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

**యే గడ్డకు పోయినా గట్టెక్కలేరు**

రాష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మెడి గడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేఆర్ఎంబి లో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారు అన్నారు.సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటను అన్నారు.కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు ఈరోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని



ప్రశ్నించారు.కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్న జగదీష్ రెడ్డి నల్లగొండ అలా పెడితే ఎందుకు భయపడుతున్నారో భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు.కాళేశ్వరం కు పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్థం కావడం లేదన్నారు.పంచాయతీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరి కి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు.కాంగ్రెస్ దొంగ వేషాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు.కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు.కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతారన్నారు.

# హాలియా మున్సిపాలిటీ చైర్మన్‌పై అవిశ్వాస నోటీసు

హాలియా,ఫిబ్రవరి10 (ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ,వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ పై హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం జిల్లా కలెక్టర్ హరి చందన దాసరికు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు.మున్సిపాలిటీలో గత నాలుగు నెలలుగా పాలకవర్గం సమావేశాలు నిర్వహించకపోవడంతో ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. త్రాగు నీరు,డ్రైనేజీల సమస్య దోమల బెడదతో సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే పలు వార్డులలో వేసవికాలం సమీపిస్తుండడంతో నీటి సమస్య ఏర్పాడడంతో ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందిస్తున్నామని కౌన్సిలర్లు ఆవేదనకు లోనవుతున్నారు.



చైర్మన్ పాలకవర్గ సమావేశాలకు దూరంగా ఉండడంతో సమావేశాలు నిర్వహించక పోవడం వలన అభివృద్ధి పనులు కుంటుపడడంతో గురువారం కౌన్సిలర్ లు జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు పలువురు కౌన్సిలర్లు వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే.అభివృద్ధి జరగాలంటే పాలకవర్గం సమావేశాలు నిర్వహించి చర్చ చేపట్టిన పుడే సమస్యలు తీర్చేందుకు,అభివృద్ధి పనులు చేప ట్టేందుకు నూతన చైర్మన్,పాలకవర్గం ఎన్నుకో వాల్సిం దిగా 08 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి కలెక్టర్ కు అందజేశారు.నోటీసు అందజేసిన వారిలో చింతల చంద్రారెడ్డి, యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, గౌని సుధారాణి,అన్నే పాక శ్రీనివాస్, పిల్లి చంద్రకళ ఆంజ నేయులు, దెపావత్ ప్రసాద్ నాయక్ , తక్కెళ్ళపల్లి ఎల్లమ్మ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కా కునూరి నారాయణ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటా గృహజ్యోతి పథకం సర్వేకు శ్రీకారం



**వినియోగదారులు మీటర్ రీడింగ్ కు సహకారం**

**పక్కాగా ఆధారాలతో సర్వీసులు అనుసంధానం**

**ఎక్కడ పొరపాట్లు జరగకుండా చర్యలు**

**ఉచితంగా 200 యూనిట్లు అమల్లోకి**

నిడమనూరు, ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీల పథకాల్లో ఆరునూరైనా ఈ పథకాలను పకడ్బందీగా పక్కా ప్రణాళికతో అమలు చేయాలని లక్ష్యం దిశగా నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలు పురస్కరించుకొని విద్యుత్ శాఖ గ్రామాల బాట పట్టి ఇంటింటా గృహజ్యోతి పథకం సర్వేకు శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు విద్యుత్ వినియోగదారులకు మీటర్ రీడింగ్ ( బిల్లులు కొట్టేవారికి సహకారం అందించాలని నియమితులైన ఆ శాఖ అధికారులు సిబ్బంది. గ్రామాలబాట పట్టారు. ప్రతి వినియోగదారుడి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన ఉచితంగా 200 యూనిట్లలోపు విద్యుత్తును పొందటానికి పక్కా ఆధారాలతో సర్వీసులు ఉన్న వినియోగదారులు మీటర్ రీడింగు అనుసంధానం చేసుకోవడానికి వెసులుబాటు కల్పించింది. విద్యుత్ శాఖ వారు సర్వేకు వచ్చినపుడు ఫార్మాట్ లో పొందుపరచిన రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సర్వీసునెంబర్ , ప్రజాపాలన దరఖాస్తునెంబరు తప్పనిసరిగా వారికి అందజేయాల్సి ఉంటుంది.

ఈ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా 844 గ్రామ పంచాయితీలు శివారు గ్రామాల్లో సైతం చురుగ్గా జరుగుతుంది.గృహజ్యోతి పథకానికి సంబంధించిన

లబ్దిదారులు వారివారి ఇండ్ల దగ్గర లేని సమయంలో కూడా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఖచ్చితంగా వారు పొందేవిధంగా మార్గదర్శకాలు రూపొందించింది.

**-అద్దె ఇంటికి కూడా....**

స్వంత ఇల్లు లేకుండా కిరాయి ఇంటిలో నివసించే విద్యుత్ వినియోగదారులు కూడా. గృహజ్యోతికి అర్హులే. వారుకూడా విధిగా ఆధార్, మిషన్ కార్డు, ఫోన్ నెంబర్లను ఇంటి విద్యుత్ సర్వీసు అనుసందానించుకోవాలి. దీని వల్ల ఇంటికి సంబందించి యాజమాన్యం మారదు. ఈ పథకం కోసం కిరాయిదారులందరు తాము అద్దెకున్న ఇంటి విద్యుత్ సర్వీస్ నెంబర్ కు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సెల్ ఫోన్ నెంబర్ల వివరాలను అనుసందానం చేసుకోవాల్సి ఉంటుంది.

**-వినియోగదారులు సహకరించాలి**

ట్రాన్స్ కో సిబ్బంది యాప్ లో వివరాల నమోదుకోసం ఇంటికి వచ్చినప్పుడు విద్యుత్ వినియోగదారులు ప్రతీ ఒక్కరూ రేషన్, ఆధార్ కార్డులను అందుబాటులో ఉంచుకోవాలి.వీటితో పాటు గృహ సొంత యజమానులు అద్దెకు నివసిస్తున్న వారు సైతం ఈ పథకానికి అర్హులని ప్రకటించడంతో కూడా ఈ 200 యూనిట్లు పొందవచ్చునని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. ఒకవేళ బిల్ కలెక్టర్ ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులోలేని వినియోగదారులు బిల్లింగ్ సమయంలో తెల్లకాగితంపై రేషన్ కార్డు నెంబరు, ఆధార్ కార్డునెంబరు, ప్రజాపాలన దరఖాస్తు సంఖ్య,మొబైల్ నెంబర్ రాసి మీటర్ పై అంటించాలని ఇంటివద్ద ఎవరు లేకపోయిన సిబ్బంది. ఆయా వివరాలు నమోదు చేసుకోవడానికి సులభంగా ఉంటుందని జిల్లా విద్యుత్ శాఖ నియంత్రణ మండలి ఆపరేషన్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ తెలిపారు.

# 13న జరిగే నల్లగొండ సభను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



అడ్డగూడూరు ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి న్యూస్ ః అడ్డగూడూరు మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఫిబ్రవరి 13న చలో నల్లగొండ లో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని శనివారం రోజున అడ్డగూడూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కేసిఆర్ పాలనలో కృష్ణనది జలాలను కేంద్రానికి అప్పజెప్పకుండా మన తెలంగాణ రాష్ట్ర రైతుల కుటుంబాల బాగుకోసం నిలబడి నీళ్లను అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది అని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అధికారం వచ్చి మూడు నెలలు కాకముందే కేంద్రానికి కృష్ణానది జలాలపై పూర్తి అధికారం కెంద్రానికే అప్పజెప్పడం చూస్తుంటే రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల రైతుల కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో యంపిపి దర్శనాల అంజయ్య సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్దన్ రెడ్డి మండల కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోనీ పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు బాలెంల అరవింద్, మందుల కిరణ్ బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్ వార్డు మెంబర్ దాసరి బాలరాజు పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్ పోలేపాక అబ్బులు మారోజు వెంకన్న పొన్నాల నవీన్ అలువాల శంకర్ బాలెంల బాబు,బాలెంల మల్లేష్ ముంబాయి,బోడ చింటు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన భాషపంగు భాస్కర్

తుంగతుర్తి ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొండగడుపుల ఉపేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ నాయకులు భాషపంగు భాస్కర్ శనివారం ఆ గ్రామానికి వెళ్లి ఉపేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి □10000/-ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని సోదరుడు అయిన శ్రీకాంత్ తో మాట్లాడుతూ..మృతికి కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. భాస్కర్ తో పాటు పార్టీ నాయకులు మాన్సింగ్ నాయక్, నాగన్న, నాగరాజు, ఫర్షయ్య, గిరి,రవి, వెంకన్న తదితరులు ఉన్నారు.



# హెూటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

తిరుమలగిరి ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల హెూటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు తిరుమలగిరి నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ ను పోలీస్ స్టేషన్ లో ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా హెూటల్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు చింతకింది మురళి ,ఉయ్యాల వీరేష్ మాట్లాడుతూ నూతనంగా తిరుమలగిరి ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ కు వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు ఎలాంటి సమస్యలకైనా తాము పోలీస్ శాఖకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని వారన్నారు ,తమ హెూటల్ ముందు సీసీ కెమెరాలతో పాటు ట్రాఫిక్ సమస్యలకు ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకుంటామని వారన్నారు. తమ హెూటల్ లో మద్యం సేవించడానికి అనుమతించమని వారన్నారు ఈ కార్యక్రమంలో హెూటల్ అసోసియేషన్ సభ్యులు కాలియా రాజపుత్, బాబా శ్రీహరి, చింతకింది వీరస్వామి సంజీవరెడ్డి, రాములు, గోపి వెంకన్న, లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా సాగుతున్న మహాలక్ష్మి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్స్ డాటా ఎంట్రీ

## ఎంపీఓ డాక్టర్ దారా శ్రీనివాస్



నాగారం ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగానాగారం మండలంలో మహాలక్ష్మి పథకం సబ్సిడీ గ్యాస్ కనెక్షన్స్ ధరఖాస్తులలో గ్యాస్ కంపెనీ పేరు,గ్యాస్ కన్జూమర్ నెంబర్ లు తప్పులు గా పడిన వారి వివరాలు సరిచేయు సర్వే ఆన్లైన్ డాటా ఎంట్రీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మండల ఎంపీఓ మరియు ఫణిగిరి గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ దారా శ్రీనివాస్ సర్వే సిబ్బంది ని ఆదేశించారు. శనివారం పణిగిరి గ్రామంలో మహాలక్ష్మి సబ్సిడీ గ్యాస్ కనెక్షన్ కోసం జరుగుతున్న డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రతి ఇంటికీ తప్పనిసరిగా వెళ్ళి సరైన సమాచారం ఆన్లైన్ చేయాలని, తప్పుగా నమోదు చేస్తే లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని జాగ్రత్తగా నమోదు చేయాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ లు పంచాయతీ కార్యదర్శి జోగునూరి జిందగిరి, అంగన్వాడీ రజిత, ఆశావర్కర్ నాగలక్ష్మి, జీపీ సిబ్బంది వీరాచారి మైనర్ అల్లయ్య గోరేపాష శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం ,ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం లోని కరివిరాల గ్రామంలో నడిగూడెం మండలం బిజెపి కమిటీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రవేశపెడుతుందని దాన్ని ప్రజల వినియోగించు కోవాలని తెలిపారు అదే విధంగా ఎస్బిఐ బ్యాంకు ద్వారా పేద ప్రజలకు ఉపయోగపడే ఇన్సూరెన్సు మరియు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలియజేశారు మరియు ఆర్థిక అక్షరాస్యత గురించి తెలిపారు . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ఉపయోగించు కోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్



లతీఫ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ,నాయకులు బాలకృష్ణ, సురేందర్ , రహీం, గోపి ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# దివంగత ప్రధాని పీవీ కి భారత రత్న రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీపీ



తుంగతుర్తి ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): కుప్పకూల బోతున్న భారత ఆర్థిక వ్యవస్థను తన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ ద్వారా ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారత్ ను రూపొందించడంలో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు తన చివరి శ్వాస వరకు శ్రమించారని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. బహుభాషా కోవిదుడు తెలుగుతేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్వర్గీయ పీవీ నరసింహారావు గారికి భారతరత్న దక్కడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలం తర్వాత ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలన్నారు.

# బంజారా ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నిక

తిరుమలగిరి ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :తుంగతుర్తి నియోజకవర్గ తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని శనివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూక్య లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా లకావత్ రామదన్ నాయక్, ఉపాధ్యక్షులుగాబింజా నాయక్ హీరోనీ ఎన్నికైనారు. ఎన్నికకు ముఖ్య అతిథిగా. జిల్లా అధ్యక్షులు ధరావత్ మంగ్య నాయక్, ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుపాలోత్ దారాసింగ్ నాయక్ తో పాటు తిరుమలగిరి మండల నాయకులు వెంకట నాయక్, భాస్కర్ నాయక్, జగన్ నాయక్, నాగు నాయక్, దరావత్ జమ్మిలాల్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి సూర్య పేట్ జిల్లా అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి: సూర్య పేట్ జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణ ను ఐ ఎన్ టి యు సి సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో నేడు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. కార్మిక కుటుంబం నుండి వచ్చిన నన్ను రాష్ట్ర కమిటీ గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు



ధన్యవాదములు తెలిపారు. గత పదిహేను సంవత్సరాలుగా అనేక మంది కార్మికులను రక్షించటంతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలతో ప్రజలతో మమేకం అవ్వటం ప్రధాన పాత్ర పోషించిన అనుభవం ఇప్పుడు నాకు కలిసి వచ్చే అంశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి సుదర్శన్, మహిళా విభాగం అధ్యక్షులు శరణ్యా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్మదా రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్ బిజినపల్లి మండల అధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి వెంకట నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం హర్షనీయం

**సీసీఆర్ జిల్లా సభ్యుడు గద్దె రాంబాబు**



అనంతగిరి ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): సంస్కరణల ఆధ్యుడు న్యాయవాది,రచయిత బహుభాషా పండితుడైన మాజీ ప్రధాని పివి నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల(సిసిఆర్)కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సూర్యాపేట జిల్లా సభ్యుడు గద్దె రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పివీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 1938లో హైదరాబాద్ నిజామ్ కి వ్యతిరేకంగా వందేమాతరం గీతాన్ని పాడి ఉస్మానియా యూనివర్సిటీ నుండి బహిష్కరించబడిన వ్యక్తి పీవీ నరసింహారావు అన్నారు. 1991లో తగిన సంఖ్యాబలం లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ తో కలిసి ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న ఆర్థిక వ్యవస్థను క్రమమైన పట్టాలు ఎక్కించిన ఘనత పీవీ ది అన్నారు. జర్నలిస్టుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పివి దేశంలో అనేక కీలక పదవులు అధిరోహించడం, తెలుగువారు గర్వించదగ్గ విషయం అన్నారు. ఆర్థిక సంస్కరణల నుండి అను శక్తి వరకు పివి తనదైన శైలిలో దేశానికి సేవ చేసి పేరు ప్రఖ్యాతలు గడిచారని అతనికి భారతరత్న ప్రకటించడం వల్ల సరైన గుర్తింపు లభించిందన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి**

**సిసిరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**



నిడమనూరు, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి): గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ. 5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మండల రెవెన్యూ అధికారి సునితలు కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, టీపీసీసీ డెలిగేట్ ముంగి శివ మారయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ నరసింహారావు, గ్రామ కార్యదర్శి సత్యనారాయణ,వెనిగండ్ల పిఏసిఎస్ డైరెక్టర్ పోలే రవి ,గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదె సుధాకర్, తిరుమల్ యాదవ్ ,తంగిరాల కృష్ణయ్య ,పోలే ప్రసాద్, గాదె రాజు, గాదె సైదులు ,ఎడవల్లి నాగేశ్వరరావు, ముది గొండ నరసింహ, చింతమల్ల సాంబయ్య, కురుపాటి నాగయ్య, మారేపల్లి నరేందర్, చింతమల్ల సుధీర్ ,ముదిగొండ అంబేద్కర్, కొర్రపిడత పురుషోత్తం ,వీసాల బిక్షం,కారంపూడి బిక్షం, సురేందర్, అరవిందు, యాదయ్య, తదితరులు, పాల్గొన్నారు.





## వ్యాధులపై ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలి

**డిఎంహెచ్ఓ డా.కోటాచలం**

గరిడేపల్లి ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి): పరిసరాల పరిశుభ్రత,వ్యాధుల పై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని డిఎంహెచ్ఓ డా.కోటా చలం ఆదేశించారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సర్వారం గ్రామంలో గత కొద్దిరోజులు గా జ్వరం కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా డిఎంహెచ్ఓ డాక్టర్ కోటచలం,జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య గౌడ్ తో కలిసి గ్రామం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు 74 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా 17 మందికి డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ అయిందని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీలలో,త్రాగు నీటి పైపులు,మురికి కాలువలలో మునిగి ఉండి నీరు కలుషితం అవుతుందని అంతేకాకుండా కాలువలలో మురికి నీరు నిలువ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. గ్రామంలోని మురికి నీటి కాలువలు,వాటర్ ట్యాంక్ గేట్ వాల్వ్ లను పరిశీలించి పారిశుధ్య లోపం లోపించిందని అన్నారు.గ్రామంలో జ్వరాలు తగ్గేవరకు మెడికల్ క్యాంపును కొనసాగించాలని వైద్యాధికారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ కుమార్,డాక్టర్ శృతి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, హెచ్ఇఓ రామకృష్ణ, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,గ్రామ సెక్రటరీ బాలాజీ,ఏఎన్ఎం అనిత,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ పరిశ్రమల జీవోలు సవరించి కనీస వేతనాలు అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**



సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో ఏండ్ల తరబడి పెండింగ్ లో వున్న షెడ్యూల్ పరిశ్రమల లో పని చేసే కార్మికులకు గత ప్రభుత్వము వేతన సవరణ బిల్లు ను అమలు చేయకుండా 10 ఏండ్లు గడిపిందనీ.కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వము షెడ్యూల్ పరిశ్రమల 5 ఏండ్ల కోక సారి వేతన సవరణ జీవోను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. 2024-2025కు సవంత్సరనికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయింపులు చేయక పోవడం అన్యాయమన్నారు.అసంఘిత రంగము లో పని చెసే హమాలీ,భవన నిర్మాణ రంగం,ట్రాన్స్పోర్ట్ కార్మికుల పట్ల ఈ బడ్జెట్ లో కనీసం కనికరం,సానుభూతిని కూడ చూపించక పోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అంగన్వాడి,ఆశ,గ్రామ పంచాయతీ కార్మికులకు,మధ్యాహ్న భోజనం కార్మికుల కష్టానికి ఫలితం ఈ బడ్జెట్ లో ఎక్కడా ఉందో చూపించాలని నెమ్మాది కోరారు. ఈ ప్రభుత్వము లోనైన కార్మికుల,కష్ట జీవుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి,అసెంబ్లీ శాసన సభ సమావేశాలు ముగిసే నాటికి రాష్ట్ర ప్రభుత్వము కార్మికులకు తీపి కబురు వినిపించాలన్నారు.ప్రభుత్వా ఆరు గ్యారెంటీ లల్లో రాష్ట్రం లోని అన్నీ రంగాల కార్మిక రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనీ నెమ్మాది కోరారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్ ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు ఉదరి నరసింహా శనివారం జిల్లా కలెక్టర్ జెడంగే హనుమంత్ కొండిబాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 113,114 ప్రభుత్వ భూమిని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆక్రమించారని ఆరోపించారు. ప్రభుత్వ భూమి కాపాడాలని కొద్ది రోజులుగా చౌటుప్పల మండల జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. మున్సిపాలిటీ నాయకుల ఒత్తిడి తో ఆర్డీవో జగన్నాథరావు ఆధ్వర్యంలో నమ మాత్రంగా సర్వే చేపట్టారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడటంలో ఆర్డిఓ,సర్వేయర్లు అలసత్వం వహించారని ఆరోపించారు. సర్వేనెంబర్113,114 రిసర్వే నిర్వహించాలని కలెక్టర్ ను కోరారు.

## నేటి బాలలే రేపటిపౌరులు

మునుగోడు ఫిబ్రవరి10(ప్రజా జ్యోతి): నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ ఎస్ ఆర్ పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో మండల కేంద్రంలోని రకరకాల దుకాణం సముదాయాల యాజమాన్యం దగ్గరకు వెళ్లి పనిని కోరగా ఒక మెకానిక్ షాప్ యజమాని నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజాన్ని ఉద్ధరిస్తారని సూచన చేశారు. పసిపిల్లలు గా ఉన్నప్పుడు పని కోసం వెతకకుండా చదువుకునే వయసులో చదువుకొని మంచి ప్రయోజకులుగా ఎదిగి సమాజాన్ని ఉద్ధరించే విధంగా ఎదగాలని కోరారు. కొన్ని దశాబ్దాల క్రితం ప్రజాకవి సుద్దాల హనుమంతు రాసిన పల్లెటూరు పిల్లగాడ పసుల గాసే మొనగాడ అనే పాటను సారాంశంగా తీసుకొని విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు.



# నేటి గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**ఉదయం 11గం.లనుండి ఒంటి గంట వరకు పరీక్ష**
**ఎండలను దృష్టిలో ఉంచుకొని ఫస్ట్ ఎయిడ్ కేంద్రం మరియు నీటి సౌకర్యం**
**గంట ముందుగా పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ ల సూచన**





తుంగతుర్తి, ఫిబ్రవరి 10 ం(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బిసి సంక్షేమ, ప్రభుత్వ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి అడ్మీషన్స్ కై ఈ నేడు(ఆదివారం) నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు అన్నీ పూర్తయినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై బి శ్యామలత, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి నీలారాణి తెలిపారు. పరీక్ష ఉదయం 11గం.లనుండి ఒంటి గంట వరకు ఉంటుదన్నారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 480 మంది విద్యార్థులు, గిరిజన గురుకుల పాఠశాల లో 384 మంది హాజరుకానున్న విద్యార్థులకు ఓ.యం.అర్ లో బబ్లింగ్ చేసే విధానంపై ఇన్విజిలేటర్స్ అవగాహన కల్పించడానికి పరీక్ష హాల్ లోకి గంట ముందే అనుమతిస్తామన్నారు. ఆలస్యమైతే అనుమతి ఉండదనీ గంట ముందే అంటే ఉదయం 10 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు.

# నడిగూడెం ఎస్ఐగా అజయ్ కుమార్



నడిగూడెం, ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండల నూతన ఎస్సైగా జి అజయ్ కుమార్ బదిలీపై వచ్చారు. నడిగూడెంలో పనిచేస్తున్న ఎస్సై ఎం ఏడుకొండలు ఇటీవల బదిలీపై తుంగతుర్తి వెళ్లగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ నల్లగొండలో పనిచేస్తున్న జి అజయ్ కుమార్ నడిగూడెం ఎస్ఐ గా బదిలీపై వచ్చారు..



# సాగర్ సిమెంట్ కాలనీలో ఘనంగా సీతారామాలయం 11వ వార్షికోత్సవం

మఠంపల్లి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్స్ కాలనీలో గల శ్రీసీతారామాలయం 11వ వార్షికోత్స వాన్ని శనివారం వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.శనివారం రోజున అంకురారోపణ,విశ్వమే నారాధన, పుణ్యాహవచనం,తిరుకల్యాణం ఘనంగా నిర్వహించారు.ఆది, సోమవారంలో గో పూజ, విశేష హెూమాలు,చక్ర తీర్థ స్థానం,సుదర్శన హెూమం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# కృష్ణా ప్రాజెక్టులపై కేంద్రం పెత్తనం... తెలంగాణకు నష్టం

**ఈనెల 13 న నల్లగొండలో భారీ బహిరంగ సభ**
**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



చౌటుప్పల్ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి ) కృష్ణ ప్రాజెక్టులను కెఆర్ఎంబి కి అప్పగిస్తే తెలంగాణ రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని జయ శ్రీ గార్డెన్లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేక ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తున్నామన్నారు.కృష్ణ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ ఈనెల 13 నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ హాజరు అవుతారని తెలిపారు. బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పెద్దింటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన వెంకటేష్ ఢిల్లీ మాధవరెడ్డి,బొంగు జంగయ్య,ఊడుగు మల్లేష్, పరమేష్, బాలకృష్ణ, దయాకర్ చారి, బాలరాజు, నరసింహ, అల్మాసి పేట కృష్ణయ్య, చిన్నం బాలరాజు, వలందాస్ సతీష్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తొర్పునూరి బాలరాజ్ గౌడ్, దోనూరి జంగారెడ్డి,ఏచురి నరసింహ, మల్కాపూరం లింగస్వామి, పాక రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎలిజాల ప్రవీణ్ జయప్రకాష్‌కు ఘన సన్మానం

అడ్డగూడూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి న్యూస్: ఇటీవల తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన ఏలిజాల ప్రవీణ్ జయప్రకాష్ ని అడ్డగూడూరు మండల యువత ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి శాలువతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ జయప్రకాష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతను



ఇచ్చిన జాతీయ అధ్యక్షులు వి ఏల్ రాజు కు ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో అన్నదమ్ముల ఐక్యమత్యంగా ఉన్న ఎస్సీ కులాలను విభజిస్తే ఈ కేంద్ర ప్రభుత్వంపై పోరాటం తప్పదని వెంటనే ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానం చేయడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో నాయకులు కుర్మిళ కరుణాకర్, పెరుమళ్ళ నిఖిల్, రాజు,సన్ని,బన్నీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..

# సబ్సిడీ గ్యాస్ లింకేజీ పనులు పరిశీలించిన తహసీల్దార్

మిర్యాలగూడ,ఫిబ్రవరి10,( ప్రజా జ్యోతి ):మిర్యాలగూడ మండలం, పట్టణంలో ఎల్పిజీ గ్యాస్ కనెక్షన్ నెంబర్ కు సెల్ ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ లింక్ పనులు 85శాతం పూర్తయ్యాయని తహసీల్దార్ ఎన్. హరిబాబు తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి ఉట్లపల్లి, తుంగపాడు, శ్రీనివాస్ నగర్, గూడూరు, రాయినిపాలెం గ్రామపంచాయతీలలో డాటా సేకరణ, నెంబర్ల లింక్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 7293 ఎల్పిజీ కనెక్షన్లలో 5,093 పూర్తయ్యాయని, 2200 చేయాల్సి ఉందని, మిర్యాలగూడ పట్టణంలో 8,562లలో 5,225 పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 3,000 కనెక్షన్ ల లింకేజి త్వరితగతిన పూర్తి చేయాలని కోరామన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కోటాచలం**



హుజూర్ నగర్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమోనాలను టీ హబ్ సూర్యాపేట ల్యాబ్ నందు పరీక్షించగా 17 మంది దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధితో బాధపడుతున్నట్టు గుర్తించి వారికి చికిత్స అందించడం జరిగిందని వారంతా కోలుకున్నట్లు తెలిపారు. సర్వారం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని సత్వరం చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. నీరు నిల్వ ప్రాంతాల్లో దోమలు ఆవాసాన్ని ఏర్పరచుకొని ఒక్కొక్క దోమ 3000 గుడ్లను పెడుతుందని తద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తాయని కావున ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, డ్రై డే, దోమల నిర్మూలన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలి



నాంపల్లి, ఫిబ్రవరి, 10 (ప్రజాజ్యోతి): మును గోడు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెబోయిన నాగార్జున యాదవ్, కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు రాజ్ గోపాల్ రెడ్డి నిర్వహి స్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికీ ఎ ఆపద వచ్చినా క్షణం ఆలోచించకుండా ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని అన్నారు. మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందుతుందని మారుమూల గ్రామాలు కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత

**వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య**



మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యములు కావాలని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. శనివారం మండలంలో తాడ్వాయి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పలు వీధులను పరిశీలించి మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చుడాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని వినియోగించుకోగలరు

**ఖాతాదారుల సేవ కేంద్రం నిర్వాహకులు నరసింహారావు**

మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన ఏర్పాటు చేసినటువంటి ఎస్బిఐ వినియోగదారుల సేవ కేంద్రాన్ని వినియోగించుకోగలరని నిర్వాహకులు ఎస్. నరసింహారావు తెలిపారు. ఈ వినియోగదారుల సేవ కేంద్రం ద్వారా ఎస్బిఐ బ్యాంకు లో ఎకౌంటు కావలసిన వారికి ఉచితంగా ఎకౌంటు ఇవ్వబడునని అదేవిధంగా డబ్బులు చిన్న మొత్తంలో వేయడానికి తీయడానికి అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ వినియోగదారుల సేవ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.




# అంగరంగ వైభవంగా జీనియస్ హై స్కూల్ వార్షికోత్సవం

**ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ పాఠశాల చైర్మన్**








భువనగిరి,ఫిబ్రవరి, 10 (ప్రజాజ్యోతి,న్యూస్): భువనగిరి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న జీనియస్ సీ బి ఎస్ ఎస్సి,పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముందుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జండగే హన్మంతు కొండిబ,జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డా,బొజ్జ సూర్య నారాయణ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు వారితో పాటు కరస్పాండెంట్, పడాల శ్రీనివాస్,చైర్మన్ తోట శ్రీధర్,ట్రెజరర్ మరియు ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి జీ నియస్ పాఠశాల 12వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కష్టంతో కాకుండా విద్యార్థులు ఇష్టంతో,చదువులో రాణించి నప్పుడే సాధ్య పడుతుందని ఇష్ట పడి చదివితే నాలాగా కలెక్టర్ కావచ్చు అని అన్నారు.

అలాగే విద్యార్థులు తమ చదువులను దేశ అభివృద్ధికి మరియు మనం నివసించే ప్రాంత అభివృద్ధి కి ఉపయోగ పడే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన యాదాద్రి జిల్లా విద్యా శాఖాధికారి కే,నారా యణ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా విద్య నభ్యసించి రాబోయే పరీక్షల్లో 10 వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో విశిష్ట అతిధిగా పాల్గొన్న డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన 12 సంవత్సరాల నుండి విద్యార్థి దశలో విద్యార్థులకు కావలసినన్ని విషయాలను నేర్పుతూ,విద్యారంగంలో నే కాకుండా వివిధ రంగాలలో ముందున్న ఏకైక విద్యా సంస్థ జీనియస్ అని తెలిపారు. మరియు విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ జీనియస్ అని అంతే కాకుండా తమ పాఠశాల లో చదివిన విద్యార్థులు డాక్టర్ లుగా, ఇంజనీర్లుగా మరియు వివిధ ఎం ఎన్ సీ సంస్థలలో స్థిరపడి లక్షల రూపాయలు పారితోషికాన్ని పొందు తున్నారని అన్నారు.రానున్న రోజులలో మరింత నూతన ఒరవడి తో విద్యార్థులు వారి తల్లి దండ్రుల సహకారంతో జిల్లా లోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ విద్యాసంస్థగా జీనియస్ ను తీర్చి దిద్దు తామని తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను,మరియు తల్లి దండ్రులను ప్రత్యేకంగా ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను విద్యాసంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా పుష్పగుచ్చాలతో ఆహ్వానించి, శాలువాలతో సన్మానించి మోమెంటోలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి నాగ వర్ధన్ రెడ్డి జీనియస్ అధ్యాపక బృందం విద్యార్థులు మరియు తల్లి దండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..
# బీజేపిలోకి కీలక నేత జంప్

నిడమనూరు,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నాయకులు అటు నుంచి ఇటు... ఇటు నుంచి అటు ...పార్టీలు మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్సీ గోడ దూకేందుకు రెడీ అయినట్లు సమాచారం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పరిచయం అవసరం లేని నాయకుడు తేరా చిన్నపరెడ్డి. ఆయన కమలం గూటికి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసుకుస్తున్నట్లు తెలిసింది. తేరా 2009వ సంవత్సరానికి ముందు టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2009 శాసనసభ ఎన్నికలలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డి చేతిలో ఓటమి చెందారు.ఆ తర్వాత 2014లో నల్గొండ పార్లమెంటు సభ్యుడిగా టీడీపీ నుంచి పోటీచేసి ప్రస్తుతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. అదే క్రమంలో 2015లో నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ప్రస్తుత మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో చిన్నపరెడ్డి విజయం సాధించి 2019 జూన్‌లో శాసనమండలి అభ్యర్థిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఇదిలా ఉంటే గత




కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర స్థాయి నేతలు చిన్నపరెడ్డితో పలు దఫాలుగా మాట్లాడినట్లు సమాచారం. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఎలాగైనా నల్గొండ పార్లమెంట్‌ని గెలవాలని పార్టీ పట్టుదలతో ఉంది. దానికోసం అన్ని రకాలుగా అర్హత కలిగిన చిన్నపరెడ్డిని పార్టీలో చేర్చుకొని పోటీ చేయించాలని నేతలు భావిస్తునట్లు సమాచారం. చర్చలు పూర్తిగా జాతీయ నాయకుడి కన్ను సన్నంలోనే జరుపుతున్నట్లు సమాచారం. అయితే తేరా చిన్నపరెడ్డి కూడా పార్టీ మారేందుకు ఆసక్తి చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.చిన్నపరెడ్డి పదవీకాలం అయిపోయిన తర్వాత ఏనాడూ ఆయనను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదు.ఇతర సందర్భాల్లో కూడా తనను గుర్తించిన దాఖలా లేవని ఆయన ఆవేదన చెందుతున్నట్లు తెలిసింది. ఈ బాధతోనే చిన్నపరెడ్డి పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా బీజేపీకి ఆర్థిక బలమున్న నేత దొరికినట్లేనని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# విద్యుత్ ఘాతంతో రెండు మూగజీవాలు బలి

**మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్**
**చెట్ల పొదల్లో కూరుకుపోయిన ట్రాన్స్ఫార్మర్**
**ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచే లేకపోవడంతో మేకలు మృతి**





నాంపల్లి, ఫిబ్రవరి,10(ప్రజా జ్యోతి):విద్యుత్ ఘాతంతో మూగజీవాలు బలైన సంఘటన నాంపల్లి మండల కేంద్ర శివారులో గుర్రంపోడ్ రోడ్ మూలమలుపు వద్ద శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గాదేపాక మరియమ్మ భర్త లింగయ్య కుటుంబీకుల రెండు మేకలు రోజు వారి లాగే మేతకు వెళ్ళిన క్రమంలో రెండు మేకలు(మూగజీవాలు) మేతమేసుకుంటూ వెళ్లి 33/11 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగలు తగలడంతో రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. వెంటనే గమనించిన బాధితులు కేకలు వేయడంతో స్థానికులు రైతులు ప్రమాద స్థలం వద్దకు చేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం చేర వేశారు. వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసారు. బాధితుల రెండు మేకలు చనిపోవడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సుమారు ఒక్కొక్క మేకకు రూ.15వేల నుంచి రూ.20 వేలు ఉండవచ్చని రెండు మేకలకు రూ .40వేలు ఉండవచ్చని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ 33/11కేవీ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచే కూడా లేకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మర్ మూల మలుపు వద్ద ప్రమాదకరంగా ఉందని తెలిపారు. అక్కడే మూలమలుపు, కుంట సమీపంలో ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వాహనదారులకు సైతం ప్రమాదకరంగా ఉందని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ వైర్ లేదా కంచే ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆ స్థలం నుంచి ట్రాన్స్ఫార్మర్ తొలగించి వేరే స్థలం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఉండేలా చూడాలని కోరారు. రెండు మూగజీవాలు మృతి చెందిన వారి కుటుంబానికి సంబంధిత విద్యుత్ అధికారులు ఘటన స్థలం పరిశీలించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.



## నాలుగో తరగతి ఉద్యోగస్తుల నూతన కమిటీ ఎన్నిక

హుజూర్ నగర్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): నియోజకవర్గ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా సంఘం అధ్యక్షులు చిన్న వెంకటేశ్వర్లు కార్యదర్శి పుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం హుజూర్ నగర్ డివిజన్ నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో భాగంగా డివిజన్ అధ్యక్షుడుగా నందిగామ వెంకన్న, కార్యదర్శిగా ఎర్ర గొర్ల నరసింహ, కోశాధికారిగా కొటేష్ ను సభ్యులుగా మంగయ్య, వీరబాబు ,నాగుల మేర, నాగులు, కాశయ్య తదితరులు ఎన్నుకోవడం జరిగింది.



## ఎఫ్ఎల్సిని పరిశీలించిన నోడల్ అధికారి,జిల్లా కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):ఎఫ్.ఎల్.సి ని పకడ్బందీగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లో ఈవీఎం గోదాంలో చేపట్టిన ఎఫ్.ఎల్.సి ని నోడల్ అధికారి బి. తిల్లైవి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నిక నేపథ్యంలో ఎఫ్.ఎల్.సి ని ఈ సి ఐ నిబంధన మేరకు ఈ నెల 5 నుండి14 వరకు పకడ్బందీగా ఈ సి ఐ ఇంజనీర్లతో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నని తెలిపారు.1867 వివిప్యాట్స్,2811 బి.యు లు,1747 సి.యు లకు ఎఫ్.ఎల్.సి చేపడుతున్నట్లు తెలిపారు.13 మంది ఈసీఐ ఇంజనీర్లతో,150 మంది రెవెన్యూ సిబ్బంది నియమించామని తెలిపారు.ఈవీఎం నోడల్ అధికారి తిల్లైవి మాట్లాడుతూ ఈ.సి.ఐ నిబంధనల మేరకు ఎఫ్.ఎల్.సి ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు.గత ఐదు రోజుల నుండి ఎఫ్.ఎల్.సి నిర్వహించిన ఓటింగ్ యంత్రాల పరిశీలనతో పాటు ఎఫ్.ఎల్.సి నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ తో కలసి పరిశీలించి ఈ.సి.ఎల్ ఇంజనీర్ల కు పలు సూచనలు,సలహాలు చేశారు.ఆరవ రోజు వరకు 1150 వివిప్యాట్స్,1432 బి యు లు,1155 సి.యు లు ఎఫ్.ఎల్.సి చేపట్టామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక,ఏ. వెంకట్ రెడ్డి,ఆర్.డి.ఓ లు సూర్యాపేట కృష్ణయ్య,హుజూర్ నగర్,జగదీశ్వర్ రెడ్డి,కోదాడ సూర్యనారాయణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,తహశీల్దార్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్వామినాథన్‌కు నిజమైన నివాళ్లు




భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): హరిత విప్లవ పితామహుడు వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామి నాదన్కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం సంతోషం కానీ స్వామినాథన్ కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని రైతు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిలు కోటా రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు అన్నారు. ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని రైతు సంఘం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చేసే చట్టం అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అని వారు అన్నారు. ఈనెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందును సమ్మెను రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు రైతులు రామ్ రెడ్డి బాల మల్లేష్ సత్తిరెడ్డి పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి యాదయ్య లక్ష్మారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి ): వీరారెడ్డిపల్లి గ్రామం పిఏసిఎస్ డైరెక్టర్ చెక్కల మల్లేష్ శుక్రవారం రోజు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు భోజనం చేయడానికి స్టీల్ ప్లేట్లు అందచేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో. స్కూల్ హెడ్మాస్టర్ గారు. స్కూల్ టీచర్స్. మాజీ ఉపసర్పంచ్ ఏయముల పాండు. నల్ల బాలకృష్ణ. జిల్ మల్లేష్ యాదవ్. ఆలకుంట్ల బాల నరసింహులు. బాబుపట్టు నరేష్. తపాల్గొన్నారు






## పారిశుద్ధ్య పనులను విధిగా చేపట్టాలి

**మహాలక్ష్మి పథకానికి గ్యాస్ వివరాలు పూర్తి చేయాలి**
**తాగునీరు అందించేందుకు కృషి చేయాలి**

చివ్వెంల,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం అందించను న్న రాయితీలలో ఒకటై న మహాలక్ష్మి పథకానికి సంబంధించిన వివరా లను పూర్తిస్థాయిలో సక్రమంగా నమోదు చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు ఆదేశించారు.శనివారం చివ్వెంల మండల కేంద్రంలోని మహాలక్ష్మి పథకానికి సంబంధించిన వివరాలను అప్ లోడ్ చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అందించనున్న రాయితీలలో మహాలక్ష్మి పథకం కి అధిక సంఖ్యలో మహిళలు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనందుకు ప్రతి ఒక్క మహిళ వివరాలు గ్యాస్ ఏజెన్సీలో నమోదు ప్రక్రియ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గ్రామాల్లో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనం తరం గ్యాస్ వివరాలు నమోదు కేంద్రం వద్ద మహిళలు, నిర్వాహకులతో మాట్లాడారు.కలెక్టర్ వెంట చివ్వెంల ఎంపీడీవో యల్ లక్ష్మి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి,ఎంపీఓ గోపి,పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో పర్యాటకులకు సఫారీ

### నీటి ఎద్దడి నివారణకు చర్యలు



నిడమనూరు,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):అడవుల్లో జింకలు, నెమళ్లు, దుప్పి, నీలుగాయి, కుందేళ్లు, చుక్కల దుప్పి, మనుబోతు, నక్కలు, తదితర వన్య ప్రాణులు మనుగడ సాగిస్తున్నాయి.వేసవిలో వన్యప్రాణుల దాహం తీర్చేందుకు అటవీశాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. నాగార్జునసాగర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఉన్న అడవులు, జంతువులు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఈసారి పకడ్బందీ చర్యలు చేపట్టింది. నీటి ఎద్దడి కారణంగా ఏ ఒక్క జంతువూ మరణించకుండా.. తాగునీటి ఏర్పాట్లు చేశారు నాగార్జునసాగర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ అటవీశాఖ అధికారులు. వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటికి నిత్యం నీటిని అందుబాటులో ఉంచి దాహం తీరుస్తున్నారు.

రేంజ్‌ల పరిధిలో 14 వేల హెక్టార్లలో అటవీ విస్తరించి ఉంది. దీంతో అడవుల్లో ఉన్న వన్యప్రాణులు వేసవిలో నీటికోసం బయటకు వచ్చి ప్రమాదాల బారినపడకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. సాసర్ పిట్ (నీటితొట్టి)లలో నీటిని అందుబాటులో ఉంచుతున్నారు. బోర్ల ద్వారా మూడు నాలుగురోజులకోసారి వీటిల్లో నీటిని నింపుతుండగా, వానాకాలం ప్రారంభం వరకు అధికారులు ఈ ప్రక్రియను కొనసాగించనున్నారు. విద్యుత్ సరఫరా అందుబాటులో లేకపోవడంతో అక్కడ మూడు సోలార్ పవర్ ద్వారా బోర్లను నడిపిస్తున్నారు.

### కదలికలు పసిగట్టేందుకు కెమెరా ట్రాప్స్

సాసర్ పిట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వన్యప్రాణుల కదలికలు, కొత్త జంతువులను గుర్తించడంతో పాటు అవసరాన్ని బట్టి తొట్లలో నీటిని నింపుతున్నారు. ప్రత్యేక వాటర్ ట్యాంకర్లతోని నీటితో కుంటలను నింపుతున్నారు. ముఖ్యంగా ఎండాకాలం ఫిబ్రవరి మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మూగజీవాలకు తాగునీటి సమస్య తలెత్తుతుంది. దీంతో అటవీశాఖ అధికారులు వన్యప్రాణులను సంరక్షించడానికి పకడ్బందీగా చర్యలు చేపడుతున్నారు. నాగార్జునసాగర్ రేంజ్‌లో వేసవికాలంలో వన్యప్రాణులు అడవిని దాటి బయటికి రాకుండా చెక్‌డ్యాములు, సాసర్ పిట్‌లు, చిన్న నీటి కుంటలు, పెద్ద నీటి కుంటలు, నిర్మించారు.

### నాగార్జునసాగర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్

అటవీ జంతువులు సంచరించే స్థలాలు, నివసించే ప్రాంతాల్లో నీటి నిల్వ గుంతలను నిర్మిస్తున్నారు. సీసీ కెమెరాల్లో..నీటి వసతులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో జంతువులు దాహం తీర్చుకుంటున్న చిత్రాలను అధికారులు సీసీ కెమెరాల ద్వారా చిత్రీకరించి పరిశీలిస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచే సాసర్ పిట్లలో ట్యాంకర్ల ద్వారా నీరు నింపుతున్నారు. నీటి వసతి ఏర్పాటుచేసిన ప్రదేశాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో కెమెరా ట్రాప్‌లు అమర్చారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో నెల్లికల్ బీట్‌లో 250 ఎకరాల్లో రూ. 1.5కోట్లతో అర్బన్ పార్కును ఏర్పాటు నాగార్జునసాగర్ అడవి ప్రాంతంలో ఉల్లాసంగా గడిపేందుకు సరికొత్త థీమ్‌లతో అర్బన్ పార్క్ అధికారులు అందుబాటులోకి తీసుకొస్తున్నారు.కృష్ణమ్మ అందాల వీక్షణం కోసం అటవీ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు అడవిలో నుంచి కృష్ణమ్మ అందాలు చూసేందుకు వ్యూపాయింట్ ఏర్పాటు అటవీ ప్రాంతం.. నాగార్జునసాగర్ డివిజన్ నుంచి దిగువన ఉన్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు చర్యలు తీసుకుంటోంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో నెల్లికల్ బీట్‌లో 250 ఎకరాల్లో రూ. 1.5కోట్లతో అర్బన్ పార్కును ఏర్పాటు చేసింది. ట్రిప్పుకు రూ.1,000ల నుంచి రూ1,500లు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 6:30 గంటల వరకు గంట చొప్పున సమయం కేటాయించారు.పర్యాటకులు అటవీ అందాలను వీక్షించేందుకు సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేశారు.

ఒక ట్రిప్పులో 8నుంచి 10మంది వెళ్లనున్నారు. ఇందుకు 10కిలో మీటర్ల పరిధికి రూ. 1,000 చార్జీ అవుతుండగా 24కిలో మీటర్ల పరిధిలో పర్యటించేందుకు రూ. 1500లు చార్జీ అడవిలో వివిధ రకాల జంతువులు పర్యాటకులు ఆకర్షిస్తున్నాయి. రూ.వెయ్యి, 1500 ఒక కుటుంబ సభ్యులు చెల్లించగలిగితే వారికి ప్రత్యేకమైన ట్రిప్పులు పార్కు గురించి వివరించడానికి అటవీశాఖ గైడును ఏర్పాటు చేశారు. ఏదైనా అడవి జంతువులు గ్రామాల్లోకి వస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు కోరారు.

### ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం – రాఘవేందర్ రావు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

వేటగాళ్ల నుంచి వన్యప్రాణులను కాపాడుకునేందుకు సమీప అటవీ గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 'వన్యప్రాణుల చట్టం–1972' గురించి వివరిస్తున్నాం. వన్యప్రాణులను చంపితే ఎలాంటి శిక్షలు ఉంటాయో వారికి చెబుతున్నాం. అలాగే అటవీ సిబ్బందితో ప్రతినిత్యం పెట్రోలింగ్ చేస్తున్నాం. పటిష్ఠ చర్యలు చేపట్టడంతో వన్యప్రాణులను కాపాడుకోగలుగుతున్నాం. వన్యప్రాణులు తాగునీటికి ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వన్యప్రాణులను కాపాడుకోవడం మనందరి బాధ్యత.

### వన్యప్రాణుల సంరక్షణకు కృషి – నాగార్జునసాగర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్

అటవీ ప్రాంతంలో నివసించే వన్యప్రాణుల సంరక్షణే అటవీశాఖ ప్రధాన ధ్యేయం. వేసవిలో జంతువులు, పక్షులు, క్షీరదాల నీటి అవసరాలను తీర్చేందుకు అటవీ ప్రాంతాల్లో సాసర్ పిట్లను నిర్మించాం. తరచూ ట్యాంకర్లతో నీటిని నింపి వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నాం. వేసవిలో వన్య ప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం.

# రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**సురుగు మల్లేష్ గౌడ్**



చౌటుప్పల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో ప్రముఖ పాత్ర పోషించిన రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురుగు మల్లేష్ గౌడ్ కోరారు.

శనివారం దేవలమ్మ నాగారంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. మద్యం మత్తులో కుటుంబాలు ఆగమైపోతున్నాయని చలించిపోయిన రాజగోపాల్ రెడ్డి, తాను ఎమ్మెల్యే గెలవగానే బెల్ట్ షాపుల నిర్మూలన కోసం ఉక్కు పాదం మోపి బెల్ట్ షాపులను నిర్మూలించిన నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిస్తే మునుగోడు నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గం విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి చోటు కల్పించాలని కోరారు.

# హుజూర్ నగర్ సిఐగా చలమంద రాజు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ సిఐగా చలమంద రాజు బదిలీ పై వచ్చారు. శనివారం ఈ మేరకు ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా హైదరాబాదులోని విజిలెన్స్ కార్యాలయంలో పనిచేస్తున్న చలమంద రాజుని హుజూర్నగర్ సిఐగా ప్రభుత్వం బదిలీ చేసింది. సోమవారం నాడు ఆయన హుజూర్నగర్ సిఐ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదిలా ఉండగా మఠంపల్లి మండలంలో ఎస్సైగా విధులు నిర్వహించినప్పుడు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో మంచి గుర్తింపును తెచ్చుకున్నారు ఇప్పుడు సిఐగా హుజూర్నగర్ రావడం పట్ల సర్కిల్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి): సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. అజయ్ నాయక్ మాట్లాడుతూ. ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, మరియు అన్ని ప్రభుత్వ శాఖలో పని చేస్తున్నా బంజారా ఉద్యోగులకు ఒక రోజు ప్రకటించాలని ప్రభుత్వాన్ని వారు కోరినారు, ఈ కార్యక్రమం లో ఏవో కృష్ణ సందీప్, ఏ ఈ ఓ లు మనోజ్, సంధ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, రమేష్ నాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పాలన దరఖాస్తుల సవరణ

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి): ప్రజా పాలన కార్యక్రమం ద్వారా రాయితీ పథకాల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తుల్లో తప్పుగా నమోదైన వివరాల సవరణకు అధికారులు శనివారం ముమ్మరంగా చర్యలు చేపట్టారు. ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామస్థాయి ఉద్యోగులతో అంతర్జాలం లో మార్పులు చేయిస్తున్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు కోసం లబ్ధిదారుల నమోదుపై విద్యుత్ ఏఈ పావని ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ధూపహాడ్ గ్రామంలో యూ డి సి బోయిళ్ళ జ్యోతి వారి సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ 200 యూనిట్లు ఉచిత కరెంటు కొరకు గతంలో ప్రజా పాలనలో అధికారులు ఇచ్చిన రసీదు నెంబర్, ఆధార్ నెంబర్, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ ను అనుసంధానం చేశారు.

# మైనారిటీల అభిరుద్ధి కొరకు 2,262 కోట్ల బడ్జెట్ కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 10 ,ప్రజా జ్యోతి: అన్ని వర్గాలకు సమన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ. 2024-2025 రాష్ట్ర బడ్జెట్ లో 2,262 కోట్లు మైనారిటీ ల కోసం కేటాయించడం చాలా సంతోషం. సీఎం రేవంత్ రెడ్డి గారికి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి మరియు మంత్రులకు,ఎమ్మెల్యే లకు కోదాడ నియోజకవర్గ మైనారిటీల కోదాడ టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ తార్పున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...



# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**గులాబీ శ్రేణులు భారీగా తరలి నల్గొండ సభను విజయవంతం చేయాలి**
**బిఆరెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు**



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో నేడు విఫలం అయ్యిందని బిఅరెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు అన్నారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కృష్ణా నది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ నల్లగొండలో ఈ నెల 13న జరిగే బిఅరెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జి,బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం కెఆర్ఎంబికి అప్పగించడం ఎంతవరకు సమంజసమన్నారు .హామీలు నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ స్థానాలను బిఅరెస్ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజలకు గుర్తు చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి ,ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రం యాదవ్, ముత్యాల మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కుడికాల అఖిల బలరాం, నోముల మాధవరెడ్డి, సుధాకర్ రెడ్డి, బిఅరెస్ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ గునిగంటి మల్లేష్ గౌడ్, సీత శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.





## మునగాల నూతన ఎస్సైగా అంజిరెడ్డి

మునగాల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి): మునగాల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి లోకేష్ సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్కు బదిలీ కావడంతో, సూర్యాపేట హెడ్ క్వార్టర్లు విఆర్ లో ఉన్న అంజిరెడ్డి నీ మునగాల ఎస్సైగా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. నూతన ఎస్సై అంజిరెడ్డి సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఘరానా దొంగల ముఠా అరెస్ట్

**4.8 లక్షల విలువగల 5700 అమెరికా డాలర్స్.**
**7 లక్షల విలువగల డైమండ్ జ్యువెలరీ చెవి దిద్దులు.**
**8 తులాల బంగారం అభరణాలు 5 లక్షలు విలువ**
**3 వెండి వస్తువులు 2.5 లక్షల విలువ**
**రెండు బైక్స్**
**మొత్తం 17.50 లక్షల విలువ స్వాధీనం**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): మీడియా సమావేశం లో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా.ఎస్పి రాహుల్ హెగ్డే.నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్షలు తప్పవు.ఎంతటి నేరానైనా సులభంగా ఛేదించే అత్యాధునిక సాంకేతికత ఉన్నది.నేరాలకు ఛేదించి నేరానికి పాల్పడ్డ వారికి శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తుంది అని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపినారు.సూర్యాపేట పట్టణంలో గత రెండు సంవత్సరాల్లో నిందితుడు 6 దొంగతనాలకు పాల్పడ్డాడు,ఇతనికి మరో ముగ్గురు నిందితులు సహకరించారు వీరు పరారీలో ఉన్నారు, పరారీలో ఉన్నవారిని త్వరలో పట్టుకుంటాం.ఇతనిపై ఖమ్మం జిల్లా,కేరళ రాష్ట్రంలో గతంలో మొత్తం 12 కేసులు ఉన్నాయి.

నిందితుల వివరములు

1.సంపటి ఉమా ప్రసాద్ ఏ ఉమా %ం/శీ% వయస్సు23 సం.,కులం మున్నూరు కాపు,వృత్తి పేయింటర్,నివాసం: పాండురంగాపురం,బల్లెపల్లి,ఖమ్మం.

2. తెలనాగి మురుగేష్ వయస్సుబీ23 సం.వృత్తి కార్ డ్రైవరు,నివాసం పువ్వాడ ఉదయ్ నగర్,శివయ్య గూడెం,పాండురంగాపురం,బల్లెపల్లి,ఖమ్మం(పరారీలో ఉన్నాడు)

3. మొహమ్మద్ అంజద్ పాషా అంజద్, వయస్సుబీ25 సం,వృత్తి కార్ డ్రైవరు,నివాసం పాండురంగాపురం,బల్లెపల్లి, ఖమ్మం.(పరారీలో ఉన్నాడు)

4. రోషన్ కుమార్ సింగ్ వయస్సు 25 సం.లు, వృత్తి విద్యార్థి,నివాసం 4-23, మెయిన్ రోడ్డు యపరల్,మల్కాజిగిరి(పరారీలో ఉన్నాడు).

1 నిందితుడు సంపటి ఉమా ప్రసాద్ పై

గతంలో కేరళ రాష్ట్రం లో 3,ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 9 మొత్తం 12 కేసులలో ముద్దాయిగా నేర చరిత్ర ఉన్నది.అలాగే %ూ-2,ూ%-3 తెలనాగి మురుగేష్,మహమ్మద్ అంజద్ పాషా లాపై పై గతంలో ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలి పి.యస్ లో గంజాయి కేసు లో ముద్దాయిలుగా గత నేర చరిత్ర ఉన్నది.

స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు

1.ఒక జత డైమండ్ లతో ఉన్న బంగారు చెవి దిద్దులు,
2. బంగారు నెక్లెస్
3. బంగారు చైన్,
4. రెండు ఉంగరాలు,
5. నాలుగు జతల చెవి దిద్దులు,
6. 5700 యు.ఎస్.ఎ డాల్లర్స్,
7. సుమారు 3 కేజీల వెండి వస్తువులు
8.యమహా స్కూటీ
9.ఫ్యాషన్ ప్రో బైక్

నేర విధానము నిందితుడు సంపటి ఉమా ప్రసాద్ కి 2017 సంవత్సరం వరకు బాల నేర చరిత్ర ఉన్నది.ఆ క్రమంలో మరలా పాత వృత్తి నే ఎంచుకొని కేరళ లో దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకొని కేరళ కు వెళ్ళి అక్కడ లాడ్జ లలో ఉంటూ పోర్ట్ పియస్,పెట్టహ్ పియస్ పరిధిలో దొంగతనాలు చేసి పారిపోతుండగా ఎయిర్పోర్ట్ లో పట్టుబడి చేసినారు.కేరళ జైల్ లో 3 నెలలు ఉండి 9 డిసెంబర్ 2023 రోజున బెయిల్ పై రిలీజ్ అయ్యి వచ్చి మరలా దొంగతనాలు చేయుటకు సూర్యాపేట లో లాడ్జ్ లో ఉంటూ పగటి పూట రెక్కీ చేసి తాళాలు వేసిన ఇండ్లను గమనించి రాత్రి పూట ఆ ఇండ్ల తాళాలను కట్టర్ సహాయంతో కట్ చేసి ఇంట్లోకి చొరబడి దొంగతనం చేసి హైదరాబాద్ కు వెళ్ళి దొంగిలించిన సొత్తులో కొంత దాచుకొని,మిగితా సొమ్ము తన స్నేహితులైన మురుగేశ్,అంజద్,రోషన్ లతో కలిసి పంచుకొని,కొంత కుదువపెట్టి ఆ డబ్బులతో ఆన్లైన్ బెట్టింగ్ లు ఆడుతూ,విహార యాత్రలు చేస్తూ జల్సాలు చేసేవారు.తేదీ:10-02-2024 ఉదయం సంపటి ఉమా ప్రసాద్ ఖమ్మం నుండి యమః స్కూటీ పై సూర్యాపేట కు వచ్చి తాను తరచుగా ఉండే శ్రీనివాస్ లాడ్జ లో చేరి ఉండగా నమ్మదగిన సమాచారం తో 10:30 గంటలకు సూర్యాపేట డిఎస్పి ఆదేశాలతో,సూర్యాపేట పట్టణ సీఐ జి. రాజశేఖర్,ఎస్ ఐలు మరియు క్రైమ్ సిబ్బంది తో యుక్తంగా సదరు లాడ్జ్ చెక్ చేసి %ూ%-1 సంపటి ఉమా ప్రసాద్ అదుపులోకి తీసుకుని విచారించగా తాను డిసెంబర్ 13 వ తారీకు నుండి సూర్యాపేట లో ఉంటూ కృష్ణ కాలనీ,విద్యానగర్,ఏవి ఎన్ క్లేవ్,అంజనపురి,భగత్ సింగ్ నగర్ ఏరియా లలో అతను చేసిన దొంగతనములు ఒప్పుకోని అతని వద్ద ఉన్న ఆభరణాలు సూర్యాపేట లో దొంగతనం చేసినవి అని ఒప్పుకున్నాడు.అట్టి స్కూటీ కుడా సూర్యాపేట లో దొంగతనం చేసిన డబ్బు తో కొన్నదే అని చెప్పినాడు.సూర్యాపేట దొంగిలించిన డైమండ్,బంగారు, వెండి ఆభరణాలు,విదేశీ నోట్లు మరియు విద్యానగర్ లో దొంగిలించిన బైక్ ను తన ఇంటి వద్ద దాచినానని ఒప్పుకోగా అట్టి కేసుల ప్రాపర్టీ ని ఖమ్మం లో గల నిందితుని ఇంటి వద్ద నుండి మొత్తం అందాజ 8 తులాల బంగారు %డ% డైమండ్ ఆభరణాలు,5700 విదేశీ నోట్లు ఒక యమః స్కూటీ,ఫ్యాషన్ ప్రో బైక్ మరియు దొంగతనానికి వాడిన కట్టర్ లను స్వాదీనం చేసుకోవటం జరిగింది.దొంగిలించిన మొత్తం సొత్తు విలువ రూ.17,50,000/-ఉండును.అరెస్ట్ చేసిన ముద్దాయిను రిమాండ్ కు తరలించబడును.మొత్తం రూ.17,50,000/- విలువైన సొత్తు గల కేసులను ఛేదించటంలో చాకచక్యత ప్రదర్శించిన సూర్యాపేట పట్టణ సిఐ జి.రాజశేఖర్,ఎస్ ఐ లు యస్.కె.యాకూబ్,ప్రవీణ్ కుమార్,కుశలవ,సైదులు మరియు క్రైమ్ సిబ్బంది కరుణాకర్, కృష్ణ,సైదులు, ఆనంద్,శివ కృష్ణ,మధు మరియు ఐ.టి. సెల్ సుధాకర్ లను సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,అడిషనల్ ఎస్పి నాగేశ్వర్ రావు,డి.ఎస్.పి పి.నాగభూషణం.ఈ సందర్భంగా అభినందించడం జరిగినది.ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్పీ రివార్డ్స్ ప్రకటించినారు.

